మన నీళ్లు..మనకే కావాలి

నల్లగొండకు గులాబీ దండు

పెద్ద అంబర్‌పేట్ వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం

- బహిరంగ సభకు భారీగా వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

ఎల్బీనగర్/బడంగ్‌పేట/చంపాపేట/మన్సూరాబాద్/కందుకూరు/ఆర్కేపురం/హయత్‌నగర్, ఫిబ్రవరి 13: కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు నిర్వహించిన చలో నల్లగొండ కార్యక్రమానికి ఎల్బీనగర్ నియోకజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున కదిలారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్,నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, ఉద్యమకారులు తరలి వెళ్లారు.

పెద్ద అంబర్‌పేట్ ఓఆర్ఆర్ వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం

నల్లగొండ బీఆర్ఎస్ సభలో పాల్గొనేందుకు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులతో కలిసి రోడ్డు మార్గంలో బస్సులో బయలుదేరిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పెద్ద అంబర్‌పేట్ ఓఆర్ఆర్ వద్ద ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి బస్సులో పెద్ద అంబర్‌పేట్ వద్దకు రాగానే ఎల్బీనగర్ బీఆర్ఎస్ శ్రేణులంతా ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నినాదాలు చేశారు. ప్రతిగా కేటీఆర్, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సైతం బస్సులో నుంచి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభివాదం తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి, ఎమ్మెల్యేలకు స్వాగతం పలికిన వారిలో ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్‌తో పాటు రెడ్‌కో మాజీ చైర్మన్ వై.సతీశ్‌రెడ్డి, ఉద్యమ నాయకులు కుంట్లూరు వెంకటేశ్ గౌడ్, దూగుట్ల నరేశ్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్‌రెడ్డి, సామ తిరుమల్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, జీవీ సాగర్‌రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు లింగాల రాహుల్‌గౌడ్, తూర్పాటి చిరంజీవి, రాజిరెడ్డి, శ్రీధర్ గౌడ్, జక్కల శ్రీశైలం యాదవ్, నాయకులు బబ్బురి ఆనంద్‌కుమార్ గౌడ్, సతీశ్ యాదవ్, బాలా గౌడ్, మల్లెపాక యాదగిరి, జోగు రాములు, సుర్వీ రాజు గౌడ్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు శోభారాణి, విజయలక్ష్మి, శైలజ, శ్యాంసుందర్‌రెడ్డి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నుంచి..

మహేశ్వరం మండలం, తుక్కుగూడ మున్సిపాలిటీ, జల్‌పల్లి మున్సిపాలిటీ, మీర్‌పేట, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు నల్లగొండకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చంపాపేట నుంచి..

చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నేతలు, సీనియన్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున నల్లగొండ జిల్లా పరిధిలోని మర్రిగూడ మండలం బైపాస్ రోడులో నిర్వహిస్తున్న కేసీఆర్ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చీర తిరుమలేశ్, బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్‌వింగ్ అధ్యక్షుడు రవిముదిరాజ్, నాయకులు ఉమామహేశ్వర్, గౌరీదేవి రాజు, చేగోని మల్లేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్ నుంచి..

మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మన్సూరాబాద్ నుంచి బయలుదేరిన ర్యాలీని మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీశ్ యాదవ్, రుద్ర యాదగిరి, కొసనం వెంకట్‌రెడ్డి, సిద్దగోని జగదీశ్‌గౌడ్, నర్రి వెంకన్నకురుమ, నర్రి అంజయ్య, నర్సింహ గౌడ్, చెంగల్ చంద్రమోహన్, రాజిరెడ్డి, కేకేఎల్ గౌడ్, నాగేంద్రచారి, యాదయ్య, క్రాంతి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూర్ నుంచి..

కందుకూరు మండలం నుంచి 6 బస్సులతో పాటు ద్విచక్ర వాహనాల్లో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లారు. నల్లగొండ సభకు వెళ్లిన వారిలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, గంగాపురం లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, యూత్ నాయకులు కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, ప్రశాంత్‌చారి, రామకృష్ణ, డైరెక్టర్ పొట్టి ఆనంద్, శ్రీహరి, రవీందర్, దేశం కృష్ణారెడ్డి, శివ, గణేశ్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

ఆర్కేపురం డివిజన్ నుంచి..

ఆర్కేపురం డివిజన్ నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్లగొండకు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్, నియోజకవర్గ వర్కింగ్ మహిళా అధ్యక్షురాలు పటేల్ సునీతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, సాజీద్, జాహెద్, మంత్రి రవీందర్‌రావు, శ్రీరాములు, పెంబర్తి శ్రీనివాస్, ముచ్చింతల జగన్ తదితరులు ఉన్నారు.

హయత్‌నగర్ నుంచి..

మాజీ సీఎం కేసీఆర్ తలపెట్టిన ''చలో నల్లగొండ'' భారీ బహిరంగ సభకు హయత్‌నగర్ నుంచి మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సభావత్ రాజు, కార్యదర్శి శివనాయక్, కోశాధికారి బాలకృష్ణ

బంజారా అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

వనస్థలిపురం, ఫిబ్రవరి 13: గిరిజన సంక్షేమ సంఘం గుర్రంగూడ సర్వ సభ్య సమావేశం హస్తినాపురంలో జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సభావట్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శిగా నెనావత్ శివనాయక్, కోశాధికారిగా రమావత్ బాలకృష్ణ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రాజు నాయక్ మాట్లాడుతూ.. గుర్రంగూడ ప్రాంతంలో బంజారాల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా అండగా నిలబడతామన్నారు. బంజారాల సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. అందరూ ఏకతాటిపై ఉండి హక్కులను సాధించుకోవాలని సూచించారు. బంజారాల దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఈ నెల 25న ఘనంగా నిర్వహిస్తామన్నారు. బంజారాల ప్రజలంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నికల కమిటీ సభ్యులు కొర్ర శంకర్ నాయక్, నునావత్ భాను నాయక్, రమావత్ అమర్‌సింగ్ నాయక్, కొర్ర మహిపాల్ నాయక్, కేతావత్ రతన్ నాయక్, భూక్య వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు మండల ఎంపీడీఓగా సరిత

కందుకూరు, ఫిబ్రవరి 13 : కందుకూరు మండల పరిషత్ నూతన మండల అభివృద్ధి అధికారిగా బానోతు సరిత బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన వెంకట్ రాములు నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో యాదాద్రి భూవనగిరి జిల్లా గాజులరామారం మండలంలో విధులను నిర్వహిస్తున్న సరితను కందుకూరు మండలానికి బదిలీ చేయడంతో మంగళవారం ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. మండలంలోని 35గ్రామ పంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాలను పర్యటించి అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

నల్లగొండ సభకు బస్సులో ఎమ్మెల్యేలతో కలిసి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్‌రోడ్డు వద్ద పెద్ద ఎత్తున కాన్వాయ్‌తో స్వాగతం పలికిన ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ శ్రేణులు

మీర్‌పేట నుంచి నల్లగొండ సభకు తరలిపోతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు

నల్లగొండలో నిర్వహించిన బీఆర్ఎస్ సభకు తరలివెళ్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు



మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్‌తో మండల బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు

నల్లగొండ బీఆర్ఎస్ సభకు తరలివెళ్లిన ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు

చలో నల్లగొండకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ తదితరులు

కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ నుంచి మాజీ సీఎం కేసీఆర్ సభకు తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

చిన్నారుల కంటి సమస్యల నివారణకు..

చిన్నారులకు విటమిన్ ఏ ద్రావణం అందజేస్తున్న డా.వెంకటేశ్వర్లు

ఆర్కేపురం, ఫిబ్రవరి 13: పిల్లల కంటి సమస్యల నివారణకు ఏ విటమిన్ ఎంతగానో దోహద పడుతుందని రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సరూర్‌నగర్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విటమిన్ ఏ ద్రావణం పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మొదటి రోజు తొమ్మిది నెలల నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు విటమిన్ ఏ ద్రావణం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లలకు సంభవించే రేచీకటి ఇతర కంటి జబ్బులను నివారిండమన్నారు. నేటి నుంచి ఈ నెల 18వ తేదీ వరకు అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ద్రావణం పంపిణీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిలా లిమ్యునైజేషన్ అధికారి డాక్టర్.స్వర్ణలత, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్.వినోద్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్.అర్చన, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికను వేధించిన నిందితుడికి జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఫిబ్రవరి13 (నమస్తే తెలంగాణ): ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించిన నిందితుడు దొనకంటి శివకుమార్‌కు మూడేండ్ల జైలుశిక్ష, పదివేల జరిమానా విధిస్తూ.. బాలిక కుటుంబానికి రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి పద్మావతి తీర్పునిచ్చారు. అదనపు పీపీ.సునీత కథనం ప్రకారం.. ఇబ్రహీంపట్నం మండలం ముకునూరు గ్రామానికి చెందిన బాలిక ఇబ్రహీంపట్నంలో ఇంటర్ చదువుతుంది. అదే గ్రామానికి చెందిన నిందితుడు శివకుమార్ తనను ప్రేమించాలంటూ ఆరు నెలలుగా బాలిక వెంట పడుతూ, ఫేక్ వీడియోలను వైరల్ చేస్తానని బాలికను వేధిస్తున్నాడు. బాలిక తల్లిదండ్రులను చంపుతానని బెదిరించడంతో 2018, ఏప్రిల్ 1న ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

దేశ ప్రగతికి పునాది.. సమష్టి కుటుంబ వ్యవస్థ

హృదయ స్పందన కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్ మూర్తి, సత్కరించిన కళాకారులు తదితరులు

సైదాబాద్, ఫిబ్రవరి 13: దేశ ప్రగతికి సమష్టి కుటుంబ వ్యవస్థ పునాదిలాంటిదని వైఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వైఎస్ఆర్ మూర్తి అన్నారు. సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలో వేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో జరిగిన హృదయ స్పందన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ మనుగడ పొందాలంటే కుటుంబ సంక్షేమం మూలాధారమని, జీవన ప్రగతిని ఆలవంభిస్తున్న ఆచార వ్యవహారాలు ఎంతో ముఖ్యమన్నారు. నాట్యకళాకారులు కుమారి చతుర్య, అనిక ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఎంతోగాను ఆకర్షించాయి. అదే విధంగా గాయకులు లక్ష్మి, రేవతి, ఇందిర, కల్యాణి, మంజుల పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి. వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన కావులు, కళాకారులందరికీ సాహితీ భీష్మ డాక్టర్ పోతుకుచి సాంబశివరావు సాహితీ పురస్కారాలను అందజేశారు.

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం

వార్షిక బడ్జెట్ రూ.82.78 కోట్లు

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

బడంగ్‌పేట, ఫిబ్రవరి 13: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ వార్షిక బడ్జెట్ సమావేశం మంగళవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అధ్యక్షతలో నిర్వహించారు. 2024-2025 సంవత్సరానికి సంబంధించిన అంచన సాధారణ వ్యయాన్ని మేయర్ సభలో ప్రవేశ పెట్టారు. కౌన్సిల్ సభ్యులు ఏకాభిప్రాయంతో ఆమెదం తెలిపారు. 2024-2025 సంవత్సరానికి రూ.82.78 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆమోదించారు. 2024, 2025 సంవత్సరంలో అంచనా క్యాపిటల్ ఆదాయ వ్యాయం రూ.39.84 కోట్లు, డిపాజిట్లు, అప్పులు రూ.1.60 కోట్లు ఉన్నట్లు తెలిపారు. డ్రైనేజీ రోడ్లు పనులు చేపట్టడం జరుగుతుందని మేయర్ పేర్కొన్నారు. ఎస్ఎన్‌డీపీ పనులు అన్ని ప్రాంతాల్లో పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. వర్ష కాలం నాటికి పనులు పూర్తి చేయడానికి చొరవ తీసుకుంటామన్నారు. బడ్జెట్ పైన సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇఫ్రాం శేఖర్, కమిషనర్ సుమన్ రావు, కార్పొరేటర్లు యాతం పవన్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సంరెడ్డి స్వప్నావెంకట్ రెడ్డి, రామిడి కవితారాంరెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, ఏనుగు రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, మాధురి వీరకర్ణారెడ్డి, లిక్కి మమతాకృష్ణారెడ్డి, ఇంద్రసేన, శంకర్, శివకుమార్, బోయపల్లి దీపికాశేఖర్ రెడ్డి, ముత్యాల లలితాకృష్ణ, నిమ్మల సునీతాశ్రీకాంత్ గౌడ్, రమాదేవి శ్రీనివాస్, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, జనిగ భారతమ్మ, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, పెద్దబావి శోభాఆనంద్‌రెడ్డి, జనిగ పద్మాఐలయ్య యాదవ్, అమిత శ్రీశైలం చారి, బంగారు అనితాప్రభు, అధికారులు డీఈ జ్యోతి, ఆర్డీవో చంద్ర శేఖర్, మెనేజర్ నాగేశ్, అకౌంటెంట్ వనజ, బిక్ నాయక్, వినిల్, వంకాయల యాదగిరి తదితరులు ఉన్నారు.

19 నుంచి సెల్ట్‌లో ఇంగ్లిష్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13 : ఉస్మానియా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో ఈ నెల 19 నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ' పేరుతో ఆఫ్‌లైన్‌లో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతి రోజూ ఉదయం ఆరున్నర నుంచి ఎనిమిది గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 7989903 001 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మీర్‌పేటలో రెచ్చిపోతున్న స్నాచర్లు

వరుస దొంగతనాలు.. పట్టించుకోని పోలీసులు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 13: మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నిఘా కొరవడింది. వరుస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. డయల్ 100కు కాల్ చేసి కాలనీల్లో దొంగతనాలు జరుగుతున్నాయని, గుర్తు తెలియని వ్యక్తులు కాలనీల్లో సంచరిస్తున్నారని ఫిర్యాదులు చేస్తున్నా.. మీర్‌పేట పోలీసులు మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. బడంగ్‌పేట మున్సిపల్ పరిధిలోని సప్తగిరి కాలనీలో, శ్రీమారుతి నగర్ కాలనీలో, గుర్రంగూడ తదితర చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయని మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. కనీసం రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ చేయడం లేదని పలు కాలనీల ప్రజలు చెబుతున్నారు. చైన్ స్నాచింగ్‌లు, కొత్తగా నిర్మాణం చేస్తున్న నిర్మాణ సామగ్రి చోరీకి గురవుతుందని ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని కాలనీ వాసులు పేర్కొన్నారు. పోలీసులు ఎలాగు పట్టించుకోరని కాలనీ ప్రజలు రాత్రి సమయాల్లో గస్తీ కాస్తున్నారు. శ్రీమారుతినగర్‌లో రోడ్డు నంబర్ 5లో సోమవారం రాత్రి రెండు గంటల సమయంలో ఇద్దరు దొంగలు తిరుగుతున్నారన్న విషయాన్ని గమనించి.. వెంటపడి ఒక దొంగను పట్టుకోగా మరో దొంగ పారిపోయారని శ్రీమారుతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. దొంగను పట్టుకొని మీర్‌పేట పోలీసులకు అప్పగించారు. ఇకనైనా పోలీసులు స్పందించి ప్రజలు ఫోన్‌చేస్తే స్పందించాలని.. రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు.

గస్తీ కాసి దొంగను పట్టుకున్న కాలనీవాసులు

మీర్‌పేట పోలీసులకు అప్పజెప్పిన శ్రీమారుతినగర్ కాలనీవాసులు

కుటుంబ కలహాలతో..

హయత్‌నగర్, ఫిబ్రవరి 13: కుటుంబ కలహాలతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్సూరాబాద్ డివిజన్‌లోని ఆర్టీసీ సూపర్‌వైజర్ కాలనీలో నివాసముంటున్న పి.రమేశ్(36), భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. గత కొద్దికాలంలో భార్యభర్తలిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. దాంతో తీవ్ర మనస్తాపానికి గురైన రమేశ్ ఇంటిపక్కనున్న చెట్ల పొదల్లోకి వెళ్లి కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. స్థానికులు గమనించి వెంటనే అతడిని రక్షించేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న 108 సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లుగా నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

కందుకూరు : దెబ్బడ గూడలో శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. ఆంజనేయ దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా ఉదయం అభిషేకాలు, రుద్రాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. అనంతరం శివపార్వతుల కల్యాణాన్ని మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి, తాజామాజీ సర్పంచ్ శ్రావణితో పాటు సునీత శేఖర్‌రెడ్డి నిర్వహించారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 13: గంజాయి తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని నందనవనం కాలనీలోని లక్కీ హోటల్ దగ్గర పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తనిఖీ చేయగా వారి నుంచి 150 గ్రాముల గంజాయి లభ్యమైంది.. ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న దేవానంద్, ఖలీల్, రాజశేఖర్‌ను అదుపులోకి తీసుకొని మీర్‌పేట పోలీసులకు అప్పగించిన్నట్లు ఎస్‌వోటీ పోలీసులు తెలిపారు. మీర్‌పేట పోలీసులు కేసునమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు మీర్‌పేట సీఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు.